విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

నేత్రదాన పక్షోత్సవాలను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు: 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా అంధత్వనివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రచురించిన నేత్రదాన అవగాహన కరపత్రాలను, ప్రతిజ్ఞ పత్రాలను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఈ నెల 25 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో, మండలకేంద్రాల్లో నేత్రదాన అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్నియా లోపంతో దృష్టి కోల్పోయిన వారు మన దేశంలో సుమారు 12 లక్షల మంది ఉన్నారన్నారు. ప్రతిఏడాది సుమారు 25 వేల మంది క్రొత్తగా ఈ కార్నియా లోపంతో దృష్టి కోల్పోతున్నారన్నారు. వీరిలో ఎక్కువ శాతం మంది యువత ఉన్నారన్నారు. వీరికి సరిపడా కార్నియా లభ్యమయితే వీరం దరూ అంధులుగా మిగిలి పోవలసిన అవసరం ఉండదన్నారు. ప్రస్తుతం మనదేశంలో ప్రభుత్వ, ప్రభుత్వేతర ఐ బ్యాంకుల ద్వారా సుమారు 50 వేల నుంచి 75 వేల కార్నియాలు మాత్రమే సేకరించగలుగుతున్నామన్నారు. మనకు లక్ష నుంచి లక్షా 50 వేల కార్నియా అవసరం ఉందన్నారు. ఈ అంతరం పూరించ డానికి దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది ఈనెల 25 నుండి సెప్టెంబరు 8 వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించుకోవడం ముఖ్యఉద్దేశ్య మన్నారు. కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఉపాధ్యక్షులు, డియంహెచ్ఓ డాక్టర్ డి. ఆశ, ప్రోగ్రాం మేనేజరు డాక్టర్ మల్లిఖార్జునరాజు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కల్పించే రాయితీలపై అవగాహన కల్పించండి

జేసీ బి. లావణ్యవేణి

విశాలాంధ్ర-ఏలూరు: పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రాయితీ వివరాలను కరపత్రాల ద్వారా అన్ని మండల పరిషత్ అధికారులకు, తహశీల్దార్లకు తెలియజేసి తగిన ప్రచారం కల్పించాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరును జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జెసి బి. లావణ్యవేణి మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రాయితీలను కల్పిస్తున్నదని ఈ సమాచారం క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించవలసి వుందన్నారు. బ్యాంకుల్లో కూడా సంబంధిత సమాచారాన్ని నోటీసు బోర్డుల్లో ప్రదర్శించాలన్నారు. ద్వారకాతిరుమల మండలం జి. కొత్తపల్లి గ్రామంలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలంలో ఆక్రమణలు, కోర్టుకేసులు లేదా ఇతర సమస్యలు లేని భూమిని గుర్తించి వెంటనే నివేదిక సమర్పించాలని ద్వారకా తిరుమల తహశీల్దారును జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు పి. ఏసుదాసు, నాబార్డు డిడియం అనీల్ కాంత్, దళిత ఇండస్ట్రీయల్ అసోషియేషన్ సిర్రా భరత్, ఎపిఐఐపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై. రామకృష్ణ, ఎల్ డియం నీలాద్రి, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, ఉద్యానశాఖ డిడి ఎస్ రామ్మోహన్, డిటిసి ఎస్. శాంతకుమారి, ఎపిఐఐసి జోనల్ మేనేజరు కె. బాబ్జి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అప్రోచ్ రోడ్లకు డిజైన్లు ఖరారు

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : యనమదుర్రు డ్రైన్ పై నిరుపయోగంగా ఉన్న వంతెనలకు సంబంధించి అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి డిజైన్లను ఖరారు చేసినట్లు తెలుస్తుంది. ఆర్ అండ్ బి శాఖ ఎస్ ఇ జాన్ మోషే, ఈఈ లోకేశ్వరరావు, డిఇ రామరాజు, కన్సల్టెంట్ రామకృష్ణ శుక్రవారం మరోసారి ఈ వంతెనలను పరిశీలించి, అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అధికారులతో, కన్సల్టెంట్ తో సుదీర్ఘంగా చర్చించి డిజైన్లను ఖరారు చేసినట్లు తెలిసింది. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఖరారు చేసిన డిజైన్లకు ప్రభుత్వం అతి త్వరలోనే అనుమతులు ఇవ్వనుంది. ఇప్పటికే వంతెనలకు సంబంధించి రూ.36 కోట్ల నిధులు మంజూరై ఉన్నాయి కాబట్టి, త్వరలోనే టెండర్ ప్రక్రియ జరగనుందన్నారు.

యువగళం పాదయాత్ర విజయవంతానికి చర్యలు

విశాలాంధ్ర - లింగపాలెం : చింతలపూడి నియోజకవర్గంలో ఈనెల 27 నుంచి జరిగే లోకేష్ యువగళం పాదయాత్రను విజయ వంతం చేయాలని పార్టీ పరిశీల కులు కె.నాగేశ్వరరావు తెలుగుదేశం నాయకులను కోరారు. యువగళం పాదయాత్రపై ఆయన ఆధ్వర్యంలో రంగాపురంలో శుక్రవారం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, పెదబాబు, మోరంపూడి మల్లికార్జునరావు, గరిమెళ్ళ చలపతి, ముసునూరు రాము తదితర నాయకులతో చర్చించారు. నియోజకవర్గంలో జరిగే పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రతీ టీడీపీ అభిమాని సహకరించాలని కోరారు. కార్యకర్తలు, అభిమానులకు ఇబ్బంది కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులు పరిశీలన చేశారు.

అర్హులైన ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డుల జారీ

విశాలాంధ్ర-ఏలూరు: అర్హులైన ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నామని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.సి.హెచ్. ప్రభాకర్ అన్నారు. శుక్రవారం తన కార్యాల యంలో ట్రాన్సజెండర్లకు గుర్తింపు కార్డులను ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఇంతవరకు 126 మంది ట్రాన్సజెండర్లకు గుర్తింపు కార్డులు జారీ చేసినట్టు తెలిపారు. అర్హులైన ట్రాన్స జెండర్లు తమ వివరాలతో కార్యాలయం పనివేళలలో దరఖాస్తు చేసుకుంటే గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందని ప్రభాకర్ తెలియజేసారు.

27న అల్లూరి, భగత్ సింగ్ కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం

విశాలాంధ్ర -భీమవరం: మెంటేవారి తోటలోని సుందరయ్య భవనంలో ఈ నెల 27వ తేదీ ఆదివారం పక్షవాతం, పిట్స్ బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సేవా కేంద్రం ప్రతినిధి వి. రాధాకృష్ణ, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు కోరారు. శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. అందరికీ వైద్య సహాయం అందించాలన్న ఆలోచనతో అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రంలో వసుధ ఫౌండేషన్, హైదరాబాద్‌కు చెందిన శ్రీ లక్ష్మీ గాయత్రి హాస్పిటల్స్ వారి సహకారంతో రోజు వారీ క్యాంపులతో పాటు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడకు చెందిన డాక్టర్ గోపాలం శివన్నారాయణ క్యాంపులో హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ డి.సందీప్ వర్మ, తేజ హాస్పిటల్ వైద్యులు పొనమండ వెంకట మహాలక్ష్మి తదితరులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారన్నారు.

ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ సమస్యలు పరిష్కరించాలి

యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.వెంకటసుబ్బయ్య, వేముల రాంబాబు

విశాలాంధ్ర -ఏలూరు : ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ సమస్యలు పరిష్కరించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి. వెంకటసుబ్బయ్య, వేముల రాంబాబు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ సర్వసభ్య సమావేశం శుక్రవారం కపర్ది భవన్‌లో యూనియన్ గౌరవాధ్యక్షులు ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.వెంకటసుబ్బయ్య, వేముల రాంబాబు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో కార్గో విభాగం అభివృద్ధి కోసం నిరంతరం లైసెన్స్ పోర్టర్స్ శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. కార్గో విభాగం అభివృద్ధికి పాటుపడుతున్న లైసెన్స్ పోర్టర్స్ సమస్యలను అధికారులు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని, తద్వారా కార్గో సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించేందుకు అధికారులు, కాంట్రాక్టర్ చర్యలు చేపట్టాలని తద్వారా కార్గో విభాగంను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 సంవత్సరంలో మన దేశ స్వాతంత్ర్యానికి ముందే ఏర్పడి అనేకమంది కార్మికుల్ని, శ్రమజీవుల్ని దేశ స్వాతంత్ర పోరాట ఉద్యమంలో భాగస్వామ్యం చేయడానికి నిరంతరం కృషి చేసిందని కొనియాడారు. అటువంటి ఏఐటీయూసీ అనుబంధ విభాగంగా పనిచేస్తున్న లైసెన్స్ పోర్టర్లు క్రమశిక్షణతో తమ వృత్తిలో నిబద్ధతతో,నిజాయితీగా పనిచేయాలని తద్వారా అధికారులను, సంఘ నాయకులను సమన్వయ పరచుకొని తమ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటీ యూసీ జిల్లా ఇన్‌చార్జి, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ నిరంతరం పని ఒత్తిడిని ఎదుర్కొంటు న్నారని, వారికి పనిలో అనేక రకాల సమస్యలు ఎదురవుతున్నాయని, వాటి పరిష్కారం కోసం యూనియన్ సభ్యు లందరూ ఐకమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు రాష్ట్ర రైతు సంఘం నాయకులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ఏర్పడడానికి ఏఐటీయూసీ నాయకులు ఎం.వి.ఎన్. కపర్ధి ఎన్నో పోరాటాలు చేసి ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదట ఆర్టీసీని కార్పొరేషన్ గా ఏర్పాటు చేయడానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఈ సంస్థలో పనిచేయడం మనందరికీ గర్వకారణ మని, ఈ సంస్థను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాంబాబు మాట్లా డుతూ కార్గో విభాగానికి లైసెన్స్ పోర్టర్స్ మూలమని, కార్గో విభాగం అభివృద్ధికి ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా పనిచేయాలని అన్నారు. ఈ సమా వేశంలో లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ ఏలూరు శాఖ అధ్యక్షులు దాశిపల్లి కోటయ్య, ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి రమ ణయ్య, కార్యదర్శి గుంజె నాగరాజు, కోశాధికారి దాశిపల్లి ఆదినారాయణ, వేముల శీను, దాచుపల్లి ఎర్రయ్య, గుంజే నరేష్, తురక బక్కయ్య, వేముల చిన్ని,చంద్రగిరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-తణుకు: పట్టణంలోని నారాయణ కళాశాలలో విద్యార్థులు టైమ్ కి రాలేదని బయటకు పంపించిన నారాయణ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్య దర్శి టి.అప్పలస్వామి, గంటా పవన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నారాయణ కళాశాల ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పండగ అని చూడకుండా కళాశాల విద్యార్థులు టైమ్ కి రాలేదని విద్యార్థులను కళాశాలలోకి ప్రవేశం లేదని యాజమాన్యం చెప్పటం దుర్మార్గం అన్నారు. కళాశాలవారు గత కొంతకాలంగా ప్రత్యేక క్లాసుల పేరుతో సెలవుదినాలలో కూడా క్లాసులు నిర్వ హిస్తున్నారన్నారు. ఈ సమస్యను జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి (ఆర్ ఐ ఓ) తెలియ పరిచామన్నారు. ఈ కార్యక్రమం లో బి. చందు, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వేలం పూర్తి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 16 పొగాకు వేలం కేంద్రాలలో పొగాకు వేలం పూర్తయ్యిందని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం స్థానిక పొగాకు వేలం కేంద్రం 2లో పొగాకు రైతుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈడి అద్దంకి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ పొగాకు రైతులు పండించిన పొగాకుకు కేజీకి రూ.247 వరకు ధర వచ్చిందని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ.50 అదనంగా వచ్చినట్లు తెలిపారు. లోగ్రేడ్ పొగాకుకు కూడా రూ. 200 లు పైబడి ధర వచ్చిందన్నారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు. రైతులు ఎక్కువగా పండించిన పొగాకును కూడా ఎటువంటి అపరాధ రుసుం లేకుండా కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారన్నారు. ఈ సందర్భంగా రైతు నాయకులు శ్రీధర్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పొగాకు బోర్డు ఆర్.ఎం.ఆది శేషయ్య, రైతు సంఘ నాయకులు పరిమి రాంబాబు, ఘంటసాల గాంధీ ,కరాటం రెడ్డి బాబు, వామి శెట్టి హరిబాబు, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి, పొగాకు బోర్డు ల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉందాం

- వాండ్రం గ్రామ పెద్దలు

విశాలాంధ్ర-ఉండి: కుల మతాలకతీతంగా సోదరులు లాగా కలిసిమెలిసి గ్రామ సమస్యను గ్రామంలోనే పరిష్కరించుకుందామని ఉండి మండలం వాండ్రం గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు రెడ్డిపల్లి సత్యనారాయణ, కందుల రాధా బలరామకృష్ణ, దళిత సంఘ పెద్ద కోణాల రాజేంద్ర అన్నారు. శుక్రవారం గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దలు సమావేశమై గత వారం రోజుల నుంచి గ్రామంలో జరుగుతున్న పరిణామాలపై మాట్లాడుతూ ఏకాభిప్రాయానికి వచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కేవలం కొందరు ఆకతాయి యువకుల వలన గ్రామాల్లో ఇటీవల కాలంలో అలజడి జరిగిందని తప్పిదం ఎక్కడ జరిగిందో తెలుసుకోవడం కోసమే తాము గత ఐదు రోజుల నుంచి మౌనంగా ఉన్నామన్నారు. బయటి సంఘాల నాయకుల జోక్యంతో గ్రామంలో అలజడి తీవ్ర స్థాయికి చేరుతుందనే భావనలో తాము అన్ని కుల సంఘాల పెద్దలతో చర్చించడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని అన్ని సంఘాల వారు సోదర భావంతో కలిసిమెలిసి ఉండే వాళ్ళమని వారి మధ్య జరిగిన చిన్నపాటి తప్పిదంతో గ్రామ పరువు పూర్తిగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సమస్యలు గ్రామంలోనే పరిష్కరించుకు నేందుకు అన్ని కుల సంఘాల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి సహకరించిన పోలీస్ అధికారులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెన్మత్స ఆంజనేయరాజు, దిసెల్ల వెంకటరత్నం, కోణాల మహంకాళి, కోణాల సంజీవరావు, మత్తే జేమ్స్, మంద ఏసు పాదం, విప్పర్తి మహేష్, మత్తే సాల్మన్, కోణాల జీవన్ కుమార్, కోణాల పోలయ్య, గోరింకల ఏసేబు, కోణాల సుదర్శనం, మంద గొల్లయ్య, గోరింకల అచ్చయ్య, బొంగు రోతు నారాయణ, గేదెల నరసింహ మూర్తి, యలమల రాము, వేలం రామకృష్ణ, పర్వతాల నారాయణ రావు, సందక శ్రీనివాసరావు, పచ్చ నరసింహారావు, కొర్రకోటి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ పాసుపోర్టు పోయినది

దాట్ల సరళ రాణి, W/o. దాట్ల ప్రవీణ్ కుమార్, డో.నెం: 4-58రు, కుముదవల్లి (గ్రా), పాలకోడేరు (మం), ప"గో"జిల్లా., నేను ది. 24-07-2023వ తేదీన నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు నెం: M9520929ను ఒక కవరులో పెట్టుకుని కుముదవల్లి నుండి పాలకోడేరు ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యంలో నా ఒరిజినల్ పాసుపోర్టు పెట్టిన కవరు జారి పడిపోయినది. మార్గమధ్యంలో ఎంత వెదికినా నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు దొరకలేదు. నా ఒరిజినల్ పాసుపోర్టు దొరికిన వారు క్రింద అడ్రసులో అందచేయ ప్రార్థన.

దాట్ల సరళరాణి, W/o. దాట్ల ప్రవీణ్ కుమార్, డో.నెం: 4-58రు, కుముదవల్లి (గ్రా), పాలకోడేరు (మం), ప"గో"జిల్లా.,

27న అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-ఏలూరు : రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని ఏలూరు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు యర్రా వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ అసోసియేషన్ ఏలూరు జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 27 ఆదివారం ఉదయం గ.10:30లకు ఏలూరు ఆర్ఆర్ పేటలో ఉన్న సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులతో, అగ్రిగోల్డ్ బాధితులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ పాల్గొంటున్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి రాజకీయ పార్టీల నాయకులను ప్రజాసంఘాల నాయకులను, అగ్రిగోల్డ్ బాధితులను ఆహ్వానించినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశా నికి అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ పాల్గొనవలసిందిగా యర్రా వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ దరఖాస్తు తేదీ పొడిగింపు

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్‌ను 2023-24 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో కొత్తగా అక్రెడిటేషన్ కార్డు పొందిన వర్కింగ్ జర్నలిస్టులు హెల్త్ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాధికారి ఆర్.వి. ఎస్. రామచంద్రరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.జర్నలిస్ట్ ఆరోగ్య భీమా పథకం జర్నలిస్ట్‌కు, వారి భార్య,భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రు లకు వర్తిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో ప్రభుత్వం వాటా రూ.1,250 లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లి స్తుందని, జర్నలిస్టు వాటాగా రూ.1,250లు జర్నలిస్ట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. గతంలో జర్నలిస్ట్ హెల్త్ కార్డు ఉండి, రెన్యువల్ చేసుకునేవారు ఒరిజనల్ చలానా, గతంలో జారీచేసిన హెల్త్‌కార్డు జెరాక్స్, ప్రస్తుత అక్రెడిటేషన్ కార్డు, ఆధార్, రేషన్ కార్డు జెరాక్సు కాపీలను జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డీఐపీఆర్‌వో) కార్యాలయంనకు సెప్టెంబర్, 5వ తేదీలోగా అందజేయాలని సూచించారు.దరఖాస్తు చేసిన అనంతరం దరఖాస్తు, సంబంధిత ధ్రువపత్రాల నకళ్లతో సెప్టెంబర్, 5వతేదీ లోగా జిల్లా సమాచార పౌర సంబంధాధికారి కార్యాలయం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన, నరసింహారావు పేట, ఏలూరు చిరునామాకు పంపాలన్నారు.

యువగళం పాదయాత్రకు ఘనస్వాగతం

విశాలాంధ్ర-నూజివీడు: బాణాసంచా హోరు....గజమాలలతో స్వాగతాలు... కార్యకర్తల ఉత్సాహం మధ్య తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర శుక్రవారం నూజివీడు నియోజకవర్గంలో ప్రారంభ మయ్యింది. గురువారం రాత్రి నూజివీడు చేరుకుని మండలంలోని మీర్జాపురం వద్ద రాత్రి బసతో నిలిచిన పాదయాత్ర శుక్రవారం ఉదయం ప్రారంభమై గొల్లపల్లి,మొర్సపూడి, తుక్కులూరు గ్రామాలలో కొనసాగి మధ్యాహ్నం భోజన విరామానికి నూజివీడు పట్టణానికి చేరుకుంది.ఆయా గ్రామాలలో రైతులు,పార్టీ నాయకులు వినూత్న రీతిలో లోకేష్‌కు స్వాగతం పలికారు.గొల్లపల్లి గ్రామంలో పామాయిల్ రైతులు పామాయిల్ గజమాలతో స్వాగతం పలుకగా మామిడి రైతులు మామిడి తోరణాలు,కాయలతో తయారు చేసిన గజమాలతో స్వాగతించారు.మొర్సపూడి గ్రామంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు పిన్నమనేని అలోక్ ఆధ్వర్యంలో కొబ్బరిబొండాలతో చేసిన గజమాలతో లోకేష్‌ను సత్కరించారు.మొర్సపూడి గ్రామంలో ముస్లింలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని లోకేష్‌కు అందించారు. తుక్కులూరు గ్రామంలో ఎస్సీ వర్గీయులు తమ సమస్యలను లోకేష్‌కు తెలిపి వినతిపత్రాన్ని అందించారు.ఈ పాదయాత్ర సాయంత్రం ప్రారంభమయ్యి నూజివీడు పట్టణంలో కొనసాగి రాత్రి బస ప్రాంతమైన నూజివీడు మండలం పోతురెడ్డిపల్లి గ్రామం వరకు కొనసాగింది.ఈ పాదయాత్రలో ఏలూరు మాజీ యంపి మాగంటి వెంకటేశ్వరరావు,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు,నూజివీడు నియోజకవర్గ నేతలు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు,కాపా శ్రీనివాసరావు, పర్వతనేని గంగాధరరావు, అట్లూరి రవీంద్ర పాల్గొన్నారు.

పాదయాత్రలో ఉద్రిక్తత : యువగళం పాదయాత్ర తుక్కులూరు చేరుకున్న సమయంలో వైకాపా వర్గీయులు రాళ్ళురువ్వడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైకాపా కార్యకర్తలు రాళ్ళు విసరడంతో తెలుగుదేశం కార్యకర్తలు వారిపై తిరగబడ్డారు.ఈ సందర్భంగా కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది.చివరకు పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టడంతో పరిస్థితి సద్దుమణిగింది.

సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-ఏలూరు: సెప్టెంబర్ 9వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి వ్యాప్తంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నా మన్నారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల అధికారులతో, ఏపీఎస్ఆర్టీసీ లేబర్ డిపార్ట్మెంట్, విద్యుత్ శాఖ అధికారులతో, పిటిషనర్ న్యాయవాదులతో, ఇన్సూరెన్స్ కంపెనీ స్టాండింగ్ కౌన్సిలతో కేసుల పరిష్కారం నిమిత్తం సమీక్ష నిర్వహించడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి విలేఖర్ల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై 22వ తేదీన నిర్వహించిన స్పెషల్ లోక్ అదాలత్ నందు ఉమ్మడి ,పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 130 వాహన ప్రమాద పరిహార కేసులను రాజీ చేయడం జరిగిందన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో కూడా వాహన ప్రమాదాల కేసులను పరిష్కారం నిమిత్తం ఈ సమావేశం నిర్వహించామని తెలియజేశారు. ఈ సమావేశంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్పర్సన్ ఎ.మేరీ గ్రేస్ కుమారి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్బినేని విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ విస్తృత పర్యటన

విశాలాంధ్ర-భీమవరం: భీమవరం పట్టణంలో చేపట్టిన పలు మున్సిపల్ పనులను, ఓటర్ల జాబితా స్వచ్ఛకరణ పరిశీలనను శుక్రవారం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత జెపి రోడ్డు అయ్యప్ప స్వామి టెంపుల్ 34వ వార్డు ప్రాంతంలోని రోడ్డు మార్జిన్ లోని డ్రైన్ ను పరిశీలించారు. డ్రైన్ నిర్మాణం కారణంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయించాలని సూచించారు. అనంతరం 20వ వార్డ్ లోని ఎడ్వర్డ్ ట్యాంక్ వద్ద డ్రైన్ ను పరిశీలించారు. డ్రైన్ పనులను త్వరితగతిన చేపట్టాలని, ఎడ్వర్డ్ ట్యాంక్ చుట్టుపక్కల మొక్కలు నాటించడం, వాకింగ్ పాత్ ఏర్పాటు, తదితర పనులను సూచించారు. అనంతరం బీసీ కాలనీలో అమృత్ 2.0 నిధులు రూ.2.14 కోట్ల వ్యయంతో నిర్మించిన 10 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకును సందర్శించారు. త్వరగా పైపులైను పనులను పూర్తిచేసి తాగు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త ఓట్లకు ఎన్ని దరఖాస్తులు అందాయి,ఎన్ని ఎన్రోల్ చేశారు, డెత్ కేసులు, షిఫ్టెడ్ కేసులు, 100 సంవత్సరాలు వయసు పైబడి ఉన్నవారు ఎంతమంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వద్ద నుండి నిర్ణీత ఫామ్స్‌ను సేకరించారా, ఓట్ల తొలగింపులో ప్రొసీజర్ ను పాటిస్తు న్నారా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంలో మున్సిపల్ ఇంజనీర్ త్రినాధరావు, ఇన్‌చార్జి మున్సిపల్ డీఈ, పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ్, ఏఈ నవ్య, ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది వున్నారు.

నేడు ఉచిత షుగర్ వైద్య శిబిరం

విశాలాంధ్ర- ఉంగుటూరు : తాడేపల్లిగూడెం వైష్ణవి హాస్పటల్ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా పుట్టినరోజు సందర్భంగా ఉంగుటూరు మండలం నారాయణపురంలో శనివారం ఉదయం 10 గంటలకు ఉచిత షుగర్ వైద్య శిబిరం జరుగుతుందని ఉంగుటూరు మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షులు బండారు నాగరాజు తెలిపారు. చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగు లకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. శిబిరాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని నాగరాజు కోరారు.

జగనన్న ఇళ్ల కాలనీ పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండలం చేబ్రోలులో శుక్రవారం జగ నన్న ఇళ్ళ కాలనీలను ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు పరిశీలించారు. ఈ నెలలో ఇళ్ల కాలనీలలో గృహప్రవేశాలు నిమిత్తం ఏర్పాట్లను పరిశీలించారు. కాలనీ వాసులకు మంచి నీరు, రోడ్లు, విద్యుత్ సౌకర్యాల గురించి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ నూతన కమిటీలో జయలక్ష్మికి పదవి

విశాలాంధ్ర -ఉంగుటూరు : ఏలూరు జిల్లా వైసిపి నూతన కార్యవర్గంలో సభ్యులుగా ఉంగుటూరుకి చెందిన మందా జయలక్ష్మిని నియమిస్తూ ఆ పార్టీ నుంచి శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జయలక్ష్మి ఆది నుంచి వైఎస్సార్సీపీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా ఉన్నారు. ఆమె వైయస్సార్సీపి మహిళా అధ్యక్షురాలుగా వ్యవహరిస్తున్నారు. జయలక్ష్మికి కమిటీలో పదవి ఇవ్వటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఇచ్చిన పదవికి తప్పక న్యాయం చేస్తా : ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని జయలక్ష్మి అన్నారు. తనకు పదవి కల్పించిన ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబుకు జయలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ రోడ్లు ప్రారంభం

విశాలాంధ్ర-ఆకివీడు : నరసాపురం పార్లమెంట్ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న పార్లమెంటు సభ్యులు రఘు రామకృష్ణంరాజుకు ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరు శివరామరాజు అభినంద నలు తెలియజేశారు. శుక్రవారం ఎంపీ రఘురామ కృష్ణంరాజు నిధులతో ఆకివీడు మండలంలోని మందపాడు, కాటన్ పార్కు వద్ద, నగర పంచాయతీ పదో వార్డు, స్మశాన వాటిక రోడ్డు, దుంపగడప బోసు కాలనీలోని సుమారు 50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన తనయుడు కనుమూరి భరత్ ప్రారంభించి అనంతరం స్థానిక శాంతినగర్ వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామరాజు, మాజీ ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ ఈరోజు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా మరింత గ్రామాల అభివృద్ధికి ఎంపీ రఘురామ కృష్ణంరాజు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇటీవల ప్రమాదంలో గాయాలపాలైన టెన్ టీవీ రిపోర్టర్ ముత్యాల విటల్ నాయుడిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవరప్రసాద్, పిన్నమరాజు శ్రీనివాసరాజు, దుంపగడప సర్పంచ్ ముద్దే విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్ నివారణకు చర్యలు

విశాలాంధ్ర -ఏలూరు క్రైమ్: నగరంలో మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోగల కాలేజీల యాజమాన్యాల ప్రతినిధులతో పోలీసు అధికారులు సమావేశం నిర్వహించారు. కాలేజీ యాజ మాన్యాలు విద్యార్థుల భవిషత్తు రక్షణ దృష్టిలో పెట్టుకొని అవలంబించవలసిన పద్ధతు లను విస్తృతంగా చర్చించారు. ప్రతీ కాలేజీ తెరిచే సమయంలో వదిలిపెట్టే సమయంలో విధిగా తమతమ కాలేజీ సిబ్బందిని దారిలో నియమించి, విధ్యార్థులు క్రమశిక్షణతో మెలిగేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. బయటి వ్యక్తులు ఎవరైనా టీజింగ్ కు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు మత్తుపదార్ధములకు అలవాటు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కాలేజీ లోనికి సెల్ ఫోన్లు అనుమతించకూడదన్నారు. ఈ సమావేశంలో సిఆర్ రెడ్డి, నారాయణ, ఆదిత్య, శ్రీచైతన్య, ఎన్నారై, ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి, రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తదితర విద్యాసంస్థల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో నియో జకవర్గంలో జరుగుతున్న గృహ నిర్మాణాలపై సమీక్ష జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు సొంతిల్లు కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్ పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు రాష్ట్రంలో సుమారుగా 30 లక్షల మంది కి పైగానే ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. గృహ నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం రూ.1 లక్షా 80 వేల నిధులను ఉచితంగా ఇవ్వడంతో పాటుగా బ్యాంకుల నుంచి రూ. 30 వేల వరకు రుణాలు కూడా అందించేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. భీమవరం నియోజకవర్గంలో 15 వేల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలతో మంచి ఫలితాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి, మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రీ సర్వే, స్టోన్ ప్లాంటేషన్, జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు, మౌళిక సదుపాయాలు, భూ సేకరణ, ఓటర్ల జాబితా సవరణ, సిసిఆర్ సి కార్డులు, సివిల్ సప్లై తదితర అంశాలుపై జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్‌రెడ్డితో కలసి జిల్లాలోని అన్ని మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాలు వారీగా ప్రగతిని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో తొలగించిన ప్రతి ఓటుపై పున: పరిశీలన చేయాలని కలెక్టరు స్పష్టం చేశారు. బి.ఎల్.ఓలు తనిఖీ చేసిన ఫైల్స్‌ను పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ ప్రక్రియను ఆగస్టు 30 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలలో రీ సర్వే వేగవంతంగా జరగాలని, లోటు కనబడితే సంబంధిత అధికారులు, సిబ్బందిని బాధ్యులను చేస్తామని ఆమె తెలిపారు. కోర్టు కేసులు నడుస్తున్న లేఔట్స్ త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. కింది స్థాయి సిబ్బంది, టెక్నికల్ ఇబ్బందులు సాకులు చెప్పి ప్రభుత్వ లక్ష్యాలను కాలయాపనలు చేస్తే అటువంటి అధికారులను గుర్తించి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు పి ప్రశాంతి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.కృష్ణ వేణి, సంబంధిత జిల్లా అధికారులు, ఎలక్షన్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరుపాడులో సీసీ డ్రైన్ ప్రారంభం

విశాలాంధ్ర-కాళ్ళ: ఉండి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ఎంపీ రఘురామకృష్ణంరాజు సహకారం మరువలేనిదని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామ రాజు అన్నారు. కాళ్ళ మండలం ఏలూరుపాడులో ఎంపీ నిధులు రూ.20లక్షలతో నిర్మించిన సీసీ డ్రైన్ ప్రారంభం, రూ.8లక్షలతో నిర్మించబోయే వంతెనకు భూమిపూజను శుక్రవారం ఎంపీ తనయుడు కనుమూరి భరత్ తో కలిసి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు చేశారు. తొలుత జువ్వలపాలెం గ్రామంలో గోకరాజు శివరామరాజు ఇంటివద్ద మండలంలోని టీడీపీ శ్రేణులతో పరిచయ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే లు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ ని గెలిపించి చంద్రబాబు నాయుడు ని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచులు గేదల జాన్, మంతెన శ్రీనివాసరాజు, కంతేటి శ్రీనివాసరాజు, భూపతిరాజు జగ్గరాజు, నాయకులు కలిదిండి రామచంద్రరాజు(చందు), టీడీపీ మండలాధ్యక్షుడు జీవి నాగేశ్వరరావు, వక్కపట్ల హరిబాబు, మంతెన ఆంజనేయరాజు, తోట ఫణిబాబు, బందారు వేణుగోపాలరావు, పలు గ్రామాల ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గోపీనాథపట్నంలో టీడీపీ మహాశక్తి

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలం గోపినాథపట్నం గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం మహాశక్తి కార్యక్రమంలో మహిళలకు టిడిపి మేనిఫెస్టోను వివరించారు. ఇన్‌చార్జి సింగులూరి రామకృష్ణ, నియోజకవర్గ పరిశీలకులు షేక్ మీరా, బొడ్డు శాంతకుమారి, నల్లా ఆనంద్ కుమార్,ఉన్నమట్ల సునీత, మరపట్ల రామతులసమ్మ, యెగ్గిన శ్యామల,కడియాల రవిశంకర్,ఇమ్మని గంగాధర్, నేకూరి ఆశీర్వాదం, గురువెల్లి ప్రసాద్, గంటా యువరాజు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా తెన్నేటి జగ్జీవన్

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా తాడేపల్లిగూడెంకు చెందిన న్యాయవాది, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు తెన్నేటి జగ్జీవన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద అభిమానంతో పార్టీ అధికారంలోకి రావడానికి నియోజకవర్గంలో ఎంతో కృషి చేశానని తెలిపారు. పార్టీ తనమీద నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష పదవి అప్పగించడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కమిటీ సభ్యులను మమేకం చేసుకుంటూ 2024 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి పూర్తి సహకారం అందించిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి కొట్టు సత్యనారాయణ, యువ నాయకులు కొట్టు విశాల్, పార్టీ జిల్లా అధ్యక్షులు అచంట శాసనసభ్యులు మాజీ మంత్రి చెఱుకువాడ రంగనాథరాజు, హోం మంత్రి వనిత, నియోజకవర్గ వైసిపి నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌ను నియోజకవర్గంలోని పలువురు ఎంపిటిసిలు, ఎంపిపిలు, జెడ్పిటిసి, సర్పంచ్లు, తదితరులు అభినందించారు.

జగన్ పాలనలో అన్ని వర్గాల వారికి సమన్యాయం

విశాలాంధ్ర-కాళ్ళ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహ రాజు తెలిపారు. కాళ్ల మండలం పెదఅమీరం గ్రామంలో పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం దివ్యాంగులకు మోటార్ వెహికల్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో పదిమంది దివ్యాంగులకు రాష్ట్రవిభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సహాయ సంఘం ద్వారా వెహికల్స్ కాళ్ళ మండలానికి రెండు, ఆకివీడు రెండు, ఉండి మూడు, పాలకోడేరు మండలాలకు మూడు చొప్పున మంజూరయ్యాయి. వీటిని నియోజకవర్గస్థాయి నాయకులు కార్యకర్తల సమావేశంలో దివ్యాంగులకు వెహికల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర చైర్ పర్సన్ ముంతాజ్ పటాన్, కాళ్ళ, ఉండి మండలాల జడ్పిటిసిలు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, రణస్థుల కనకదుర్గ మహంకాళి, కాళ్ళ, ఆకివీడు, ఉండి మండలాల ఎంపీపీలు పెనుమత్స విశ్వనాథరాజు, కటారి జయలక్ష్మి, ఇందుకూరి హరిబాబు, గణేశ్న రాంబాబు, పెనుమత్స అంజనేయరాజు, పెనుమత్స దుర్గాప్రసాద్ రాజు,వేగేశ్న జయ రామకృష్ణంరాజు, కాళ్ళ, ఉండి ,పాలకోడేరు,ఆకివీడు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్లు అర్జున్‌కు అవార్డు రాకతో మెగా అభిమానుల సంబరాలు

విశాలాంధ్ర - పాలకొల్లు: ప్రముఖ సినీ నటుడు, పాలకొల్లు ముద్దుబిడ్డ అల్లు అర్జున్ కు పుష్ప చిత్రంలో ఉత్తమ నటనకు గాను జాతీయ ఉత్తమ నటుడు అవార్డు వచ్చిన సందర్భంగా పాలకొల్లులో శుక్రవారం మెగా అభిమానులు నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. తొలుత పట్టణంలోని కీ.శే. అల్లు రామలింగయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. తులా రామలింగేశ్వర రావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు శిడగం సురేంద్ర, తులా సురేష్, ఆచంట చరణదీప్, ఎం. సాయి, అలుగు సత్తిబాబు, సాంబ, కూర్మా శ్రీను, వలవల ఆనంద్, పడాల గణేష్, మూర్తి, వెంకటేష్, సాయి, కోట్ల నవీన్ అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు పరిశీలన

విశాలాంధ్ర-ఏలూరు: మండల ప్రత్యేక అధికారులు వారంలో ప్రతీ శుక్ర, శనివారాలు తమ మండలంలో పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా పరిశీలించారు. జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి కృపావరం, దెందులూరు మండలం దెందులూరు గ్రామంలోని సచివాలయం-2 పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి, మహిళలకు, పిల్లలకు అందుతున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. బరువు తక్కువ ఉన్న పిల్లలను పరిశీలించారు. వారి తల్లితండ్రులను కలిసి వారికి అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఉద్యానవనాల శాఖాధి కారి రామమోహన్ రావు నూజివీడు మండలంలోని బొరవంచ గ్రామంలో అంగన్వాడీ, వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ సిబ్బంది పోష్టికాహారం అందిస్తున్నది లేనిదీ అడిగి తెలుసుకున్నారు. పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి. నెహ్రూ బాబు అంగ న్వాడీ, వైద్య సిబ్బందితో కలిసి చాట్రాయి మండలంలోని చిన్నంపేట గ్రామంలోని పాఠశాలను సందర్శించి, రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న వైద్యం, పోష్టికాహారం పై ఆరా తీశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, మహిళలకు అందిస్తున్న పౌష్టికాహార కిట్ల వివరాలను అడిగి తెలుసుకుని, ఆ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి అంగన్వాడీ సిబ్బంది ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.

పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత

విశాలాంధ్ర-ఏలూరు : పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. ఆశ అన్నారు. స్థానిక శనివారపుపేట లో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ' ఫ్రైడే - డ్రై డే ' కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఆశ మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలను అపరిశుభ్రంగా ఉంటె దోమలు వ్యాప్తి చెందుతాయని, వీటి కారణంగా వైరల్ జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలుతాయన్నారు. ప్రతీ ఇంటిలోనూ ప్రతీ శుక్రవారం నీరు నిల్వ ఉంటె ప్రాంతాలను శుభ్రం చేసుకుంటే దోమల వ్యాప్తి అరికట్టవచ్చన్నారు. చెత్తను రోడ్లపై పడివేయకుండా తడి, పొడి చెత్తను వేరుచేసి ఇంటింటికి వచ్చి చెత్త సేకరించే వారికి అందించాలన్నారు. అనారోగ్య పరిస్థితులు దరిచేరకుండా ఉండాలంటే పారిశుధ్యంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆ ప్రాంతంలో దోమల నిర్మూలన మందులను చల్లారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువ గళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. టి నరసాపురంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు గౌడ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసులు మాట్లాడుతూ దగాపడ్డ ఆంధ్రుల కోసం జనబలమై యువగళం పాదయాత్రగా వస్తున్న నారా లోకేష్ పాదయాత్ర ఈ నెల 28 వ తేదీన పోలవరం నియోజకవర్గం టి నరసాపురం మండలంలోకి ప్రవేశిస్తుం దని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని యువ గళం పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ముత్తారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు జయ్యవరపు శ్రీరామమూర్తి, శీలం వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ నల్లూరి వెంకట చలపతిరావు, బిసి సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి కొండపల్లి,అచంట అనిల్ కుమార్, తోట లక్మినారాయణ, జోను బోయిన సోంబాబు, కొల్లి రమేష్, అనుమోలు సంధ్యారాణి ,పెద్దిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డులు హర్షణీయం

విశాలాంధ్ర -భీమవరం: 69వ జాతీయ సినిమా అవార్డుల్లో జాతీయ ఉత్తమ నటుడు అవార్డు అల్లు అర్జున్ కు రావడం తెలుగు సినీ పరిశ్రమకు గర్వ కారణమని అఖిల భారత శోభన్ బాబు సేవాసమితి సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, పూడి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు భీమవరంలో మీడియాతో మాట్లాడుతూ తెలుగు సినిమా ఆర్ ఆర్ ఆర్ కు 6 పురస్కారాలు రావడం, తెలుగు నుండి ఉప్పన సినిమాకు రావడం గొప్ప సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎం.సుధాకర్ బాబు, గోగణ జవహర్ బాబు, బి. బాలసుబ్రమణ్యం, టి.సాయి కామరాజు, టి. వీర ప్రసాద్, కుర్ర రాంబాబు, యు.విజయ్, ఎ. సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లలో సరఫరా కాని త్రాగునీరు

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు టిడ్కో ఇళ్లలో కనీసంగా టాయిలెట్లకు పోవడానికి కూడా శుక్రవారం నీళ్ళ సరఫరా లేకపోవడంతో ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. పండగ పూట కూడా నీటి కష్టాలు తీరడం లేదంటూ టిడ్కో లబ్ధిదారులు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును ఆశ్రయించారు. శుక్రవారం స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఎమ్మెల్యే నిమ్మల అక్కడినుండే మున్సిపల్ కమిషనర్ డీఈ లకు ఫోన్ చేశారు. సాయంత్రం లోపల పరిస్థితి చక్కదిద్దాలని ప్రతి బ్లాక్ కు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెద్ద సంఖ్యలో టిడ్కో ఇళ్లలో నివాసం ఉంటున్న ప్రజలు టిడిపి ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.



ధనలక్ష్మి అవతారంలో శ్రీశ్రీశ్రీ విజయ దుర్గమ్మ

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : పట్టణంలోని పాత ఆంధ్ర బ్యాంకు వీధిలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ విజయ దుర్గమ్మ వారిని ధనలక్ష్మి అవతా రంలో అలం కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం వేణు గోపాల చార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మారిశెట్టి రాధాకృష్ణ తెలియచేశారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు శ్రీకాకుళపు నాగయ్య గుప్తా దంపతులు ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మాదా రామ మోహన్ రావు, సహాయ కార్యదర్శి రామిశెట్టి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు గుడిమెట్ల యుగంధర్ ,కర్పూరం ఉమామహేశ్వరరావు, వీరవల్లి శ్రీనివాసరావు, జల్లేపల్లి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా పరిశీలన

జిల్లాలో ఇప్పటి వరకు 99.88 శాతం సర్వే పూర్తి

విశాలాంధ్ర-ఏలూరు: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి జాబితా పరిశీలన, నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపు ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఇంటింటి సర్వే ప్రక్రియ దాదాపు పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలోగుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లాలోని 7 నియోజకవర్గాల ఇఆర్‌ఓలతో ఓటర్ల జాబితా సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ఇంటింటి ఓటర్ల సర్వే 99.88 శాతం పూర్తయ్యిందన్నారు. అక్టోబరు 17న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేశారని, దానిని రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షుణంగా పరిశీలన చేసి తప్పొప్పులను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి సరిచేయనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబరు 17 నుంచి నవంబరు 30 వరకు ముసాయిదా జాబితాపై క్లైయిమ్‌లు అభ్యంతరాలు స్వీకరించి వాటిని డిశంబరు 26 వరకు పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఓటర్ల తుది జాబితాను జనవరి 5న ప్రకటిస్తామన్నారు. బిఎల్‌ఓ యాప్ సమాచారం మేరకు జిల్లాలో 7 లక్షల 26 వేల 103 ఇళ్లకు గాను ఇంతవరకు 7 లక్షల 25 వేల 262 ఇళ్లకు సంబంధించి ఓటర్ల జాబితా సర్వే పూర్తయ్యిందన్నారు. సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, డిఆర్‌ఓ ఏ.వి.ఎస్.ఎస్. మూర్తి, నెరుసు నెలరాజు(బిజెపి), పి. కిషోర్(సిపియం), రాజనాల రామ్మోహన్ రావు(ఐఎన్ సి), కలవకొల్లు సాంబ(వైఎస్‌ఆర్ సిపి), ఎస్. అచ్యుత బాబు(టిడిపి), యం. ధశరధ కుమార్(ఆమ్ ఆద్మీ పార్టీ),ఈఆర్‌ఓ లైన సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డిఓలు కె. పెంచల కిషోర్, ఝాన్సీరాణి,జెడ్పి సిఇఓ రవికుమార్, స్పెషల్ డిప్యూటీ ఉన్ కలెక్టర్లు సూర్యనారాయణరెడ్డి,. జివివి సత్యనారాయణ, ఎపిఐఐసి జోనల్ మేనేజరు కె. బాబ్జి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర పాల్గొన్నారు

కరెన్సీ అలంకరణలో పాలంగి కనకదుర్గమ్మ

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: శ్రావణమాసం, వరలక్ష్మి వ్రతం ను పురస్కరించుకుని, శుక్రవారం మండలంలోని పాలంగి కనక దుర్గ అమ్మవారిని సుమారు 12లక్షలు రూపాయలు కరెన్సీ తో ధన లక్ష్మి అమ్మవారుగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకులు సాయి వికాసన, గౌతమ్ చక్రవర్తిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి, గ్రామసర్పంచ్ బొక్కా శ్రీనివాస్, ఏ ఎం సి వైస్ చైర్మన్ వెలిచేటి జానకిరామయ్య, దేవస్థానం బోర్డు చైర్మన్ దొడ్డా సూర్యనారాయణ, నాయకులు పాలాటి శరత్ బాబు, బొక్కా శివకుమార్, కేతా సత్యనారాయణ, టేకి నాగేశ్వరరావు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ప్రతి ఇంటా వరలక్ష్మి వ్రతాలు

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - జగ్గంపేట : వరలక్ష్మీ వ్రతాలను ప్రతి ఇంటా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వరలక్ష్మి అమ్మవారిని ఇళ్ళ వద్ద ప్రతిష్టించి వివిధ రకాల పండ్లు, పిండి వంటలు నైవేద్యంగా పెట్టి పూజించారు. ఇళ్ల వద్ద పూజలు అనంతరం ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు. జగ్గంపేట మండలం జె కొత్తూరు దుర్గమ్మతల్లిని అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. వివిధ అమ్మవారి ఆలయాలను అధిక సంఖ్యలో దర్శించుకోవడంతో ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రత పూజలు

విశాలాంధ్ర - సీతానగరం: భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రత పూజలు జరిగాయి. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శుక్రవారం తెల్లవారుజాము నుంచి అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రఘుదేవపురం గ్రామంలో అంజినేయ స్వామి వారి గుడి వద్ద గల రామాలయంలో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని కొత్త నగదు 50, 100, 200 మొదలగు సుమారు రెండు లక్షల రూపాయల కొత్త నోట్లతో అబ్బుర పరిచేలా సుందరంగా అలంకరించారు. అనంతరం గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతానగరం, శ్రీరామనగరం, కాటవరం, రాజెంపేట, లంకూరు మొదలగు గ్రామాల్లో గల ప్రసిద్ధి దేవాలయాల్లో ఉదయం నుండి మహిళలు కుంకుమ పూజలు మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వన దుర్గాదేవి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం పూజలు

విశాలాంధ్ర - కిర్లంపూడి : మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో వేంచేసియున్న శ్రీ వనదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం కావడంతో ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత, ఆలయ అభివృద్ధి ప్రధాత సేనాపతి కన్నబాబు, గూనూరి సందీప్, సింగులూరి నాని, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమానికి కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాల నుండే కాక, చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు, బాటసారులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదములు స్వీకరించారు. కరణం రామారావు వారి మనవడు జయంత్ సత్య దేవ్‌లు ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

పౌర సేవల సామర్థ్యం పెంచుకోవాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం : పౌర సేవల సామర్థ్యం పెంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ అన్నారు. కలెక్టరేట్ నుంచి రెవెన్యూ డివిజన్, మండల స్థాయి అధికారులతో రెవెన్యూ, స్వమిత్వ, ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణ, సేవలు - మ్యుటేషన్, ధాన్యం సేకరణ పై డి ఆర్‌వో తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తూ భూముల హక్కు గుర్తించే ప్రక్రియ చేపట్టిందన్నారు. స్వమిత్వ కింద 12 గ్రామాలకు చెందిన భూహక్కు దారులకు చెందిన 3,082 పత్రాలు పంపిణీ చెయ్యాల్సి ఉండగా, ఇప్పటి వరకు 2,604 హక్కుదారులకు అందచేశారని తెలిపారు. మిగిలిన వాటిని నెలాఖరు లోగా అంద చెయ్యలన్నారు. జిల్లాలో 1181.835 ఎకరాల 1718 మంది లబ్ధిదారులు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఇంకా 175 ధరఖాస్తు లను పరిశీలించాల్సి ఉందని అన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటేషన్ సెంటర్ కోసం 106 స్థలాలు గుర్తించాల్సి ఉండగా 85 చోట్ల గుర్తించినట్టు తెలిపారు. మిగిలిన 21 చోట్ల కూడా అనువైన ప్రాంతం గుర్తించి సేకరణ చేపట్టాలని ఆదేశించారు. నీటి తిరువా వసూళ్లను వేగవంతం చేయాలని కోరారు. జిల్లాలో 4,13,56,000 కు గానూ ఇంకా రూ.3,52,50,321 వసూళ్ల చెయ్యాల్సి ఉందని అన్నారు. మ్యుటేషన్ కు చెంది 3,583 దరఖాస్తులు వచ్చాయని, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి త్వరితగతన పరిష్కారం చెయ్యాలని పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ సేకరణ కోసం ఖచ్చితమైన ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు చేపట్టవలసి ఉందన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు గోనె సంచులపై దృష్టి సారించండి

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: ధాన్యం కొనుగోలుకు సంబంధించి తమిళనాడు, కేరళా రాష్ట్రాల మాదిరిగా వన్ టైం యూజ్ గోనెసంచులను కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. శుక్రవారం ఏలూరు జిల్లాస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ పిఎసిఎస్‌లకు సుమారు రూ. 30 కోట్ల జమచేయబడిన కమీషన్ మొత్తాన్ని ఉపయోగించి గోనె సంచులు కొనుగోలు చేయాలన్నారు. వచ్చే మంగళవారం 29వ తేదీన జిల్లాలో టాప్ 10 ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలతో సమావేశం ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు మంజూ భార్గవిని కలెక్టర్ ఆదేశించారు. గోనెసంచుల కొనుగోలుకు సంబంధించి ఎక్కువ ధాన్యం కొనుగోలు ప్రాంతాలకు చెందిన దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల శాసన సభ్యులతో మాట్లాడాలని జిల్లా రైస్ మిల్లర్ల అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరికి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాన్ ఆక్వా జోన్ లో వ్యవసాయ భూమిని ఆక్వా జోన్ గా మార్చాలని, మిగిలిన ఆక్వా రైతులకు విద్యుత్ పై రాయితీ ఇవ్వాలని కోరగా ఏప్రిల్ నుంచి మత్స్యశాఖ ద్వారా రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరించడం లేదని సంబంధిత అధికారులు తెలియజేశారు. జిల్లా మత్స్యశాఖ అధికారి జివివి సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యశాఖ కమిషనరు సూచనలు మేరకు రాష్ట్రంలో విద్యుత్ సబ్సిడీల సమస్యల పరిష్కారం కోసం పోర్టల్‌లో సర్వే దిద్దుబాట్లను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు వై.ఆర్.కె.పిఆర్ బాబ్జి, యలమర్తి నాగవెంకట సత్యనారాయణ,పల్లె రవీంద్రరెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై. రామకృష్ణ, ఉద్యానశాఖ డిడి ఎస్. రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

'జాతీయ దళిత ఎజెండా'కు రాంబాబు

విశాలాంధ్ర- నిడదవోలు : ఈనెల 26.27తేదీల్లో "జాతీయ దళిత ఎజెండా"పై హైదరాబాద్ లో జరుగుతున్న జాతీయ కన్వెన్షన్ కు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు హాజరవుతున్నట్లు కెవిపిఎస్ నిడదవోలు పట్టణ కార్యదర్శి డొంకా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దళిత సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ జాతీయ కన్వెన్షన్ కు దేశ వ్యాప్తంగా 110సంఘాల నుండి ప్రతినిధులు పాల్గొని దళితుల సమస్యలపై "దళిత డిక్లరేషన్'కు ఆమోదం తెలిపి దేశ వ్యాప్తంగా కార్యచరణకు దిగుతారు.



విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

విశాలాంధ్ర-భీమడోలు: గుండుగోలను గ్రామంలో రూ.3కోట్ల 50లక్షల వ్యయంతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ నూతన సబ్ స్టేషన్ ద్వారా గుండుగోలను, భోగాపురం, రత్నాపురం, కొరుకొల్లు, లింగంపాడు, పడ్డిగూడెం, సింగవరం గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందనుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ట్రాన్స్ కో ఎస్సీ సాల్మన్ రాజు, ఈఈ శశిధర్, డిఈ వెంకటేశ్వరరావు , భీమడోలు ఏడీ గోపాలకృష్ణ, ఏఈ రామస్వామి ఎంపీపీ కనుమాల రామయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు ముదుండి సూర్యనారాయణరాజు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా తక్షణ సహాయం అందజేత

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని సూర్యారావుపాలెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బత్తుల పల్లయ్య భార్య వెంకటలక్ష్మికి శుక్రవారం గ్రామ సర్పంచ్ మెండే లలిత కుమారి వైయస్సార్ బీమా తక్షణ సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు వైఎస్‌ఆర్ బీమా ద్వారా నగదు అందజేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా మృతుని అంత్యక్రియలకు సంబంధించి, తక్షణ సహాయంగా పదివేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నందిన శ్రీనివాసరావు పెదపోలు వెంకటేశ్వరరావు దుద్దుపూడి కాశీ విశ్వనాథం వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్. రఘురాం తదితరులు పాల్గొన్నారు.